నేడు గోదావరిఖనిలో రైతు నిరసన దీక్ష

- అస్తవ్యస్తంగా కాంగ్రెస్ వందరోజుల పాలన
- దళితబంధు ఇస్తారా? ఇవ్వారా? చెప్పాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ఏప్రిల్ 5: ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం గోదావరిఖనిలో రైతు నిరసన దీక్ష చేపడుతున్నట్లు పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శుక్రవారం ఖని చౌరస్తాలోని బీఆర్ఎస్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్న ప్రజలు.. కాంగ్రెస్ వంద రోజుల అస్తవ్యస్త పాలనలో అనేక అవస్థలు పడుతున్నారన్నారు. సర్కారు అనాలోచిత విధానాలతో రాష్ట్రంలోని 25 లక్షల ఎకరాలు సాగులోకి రాకుండాపోయాయని చెప్పారు. మేడిగడ్డకు మరమ్మతులు చేసి నీటిని లిఫ్ట్ చేయాల్సిన సర్కారు చోద్యం చూస్తున్నదని దుయ్యబట్టారు. రైతుబంధు సకాలంలో అందించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దళితుల బతుకుల్లో వెలుగులు నింపే లక్ష్యంతో బీఆర్ఎస్ సర్కారు తెచ్చిన దళితబంధును ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందో.. లేదో చెప్పాలని ప్రశ్నించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ శనివారం జరిగే నిరసన దీక్షకు నియోజకవర్గంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు గోపు ఐలయ్య, పెంట రాజేశ్ ఉన్నారు.

నేడు మంథనిలో రైతు నిరసన దీక్ష

మంథని, ఏప్రిల్ 5: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో శనివారం నిరసన దీక్ష చేపట్టనున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఈ నిరసన దీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

రేవంత్‌రెడ్డి.. నీది కుటుంబ పాలన కాదా!

- తరతరాలుగా పెద్దపల్లి ఎంపీ సీటు కాకా కుటుంబీకులకేనా
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ

గోదావరిఖని, ఏప్రిల్ 5: గతంలో కుటుంబ పాలన అంటూ మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఆయన చేస్తున్నదేమిటి? తరతరాలుగా పెద్దపల్లి ఎంపీ సీటు కాకా కుటుంబీకులకేనా? అంటూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం ఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పూర్తిగా రెడ్డిల పాలన నడుస్తున్నదని, ఆ పార్టీ బలహీనవర్గాలు, మాదిగలను విస్మరించిందని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోదరుడు, వరంగల్‌లో కడియం శ్రీహరి కూతురు, పెద్దపల్లిలో గడ్డం వివేక్ కొడుకు వంశీకృష్ణకు ఎంపీ టికెట్ ఇవ్వడంలో అంతర్యమేంటని నిలదీశారు. వంశీకృష్ణకు ఏనాడైనా దళిత హక్కుల కోసం పోరాటాలు చేసిన చరిత్ర ఉన్నదా అని ప్రశ్నించారు. కనీసం కరోనా టైంలో కూడా కనిపించలేదన్నారు. రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లలో ఎస్సీలకు 3 కేటాయిస్తే అందులో మాలలకు ఇచ్చి మాదిగలను అవమాన పరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నాయకులు దశరథం, రాజయ్య, అనిల్ కుమార్, పర్వతాలు, రాంబాబు, కుమార్, కొమురయ్య, రాము పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎస్ఐ చేయూత

సుల్తానాబాద్ రూరల్, ఏప్రిల్5: కాట్నపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తేలుకుంట్ల హన్సిక(17) మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేయూతనందించారు. బాధిత కుటుంబానికి శుక్రవారం క్వింటాలు బియ్యం, సరుకులు అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All
CHANGE OF NAME
★I, N RATHAN KUMAR, S/O. Raja Ram, R/o. H.No. 1-2-351/1/3/2, Prakasham Road, Korutla, Jagityal, TS. Changed My Name as NALLA RATHAN, S/o. Nalla Rajaram.
NT-328964
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మంథని : జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

కాల్వశ్రీరాంపూర్: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మహనీయుల ఆశయ సాధనకు కృషి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

పెద్దపల్లి : కలెక్టరేట్‌లో జగ్జీవన్ రామ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, ఏప్రిల్5: మహనీయుల ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాజ్యాంగం రూపకల్పనలో బాబు జగ్జీవన్ రామ్‌కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం నాగలైశ్వర్, డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, డీఆర్డీవో రవీందర్, డీపీవో ఆశాలత, మత్స్య శాఖ అధికార భాస్కర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్/పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 5: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సహాయక ఎన్నికల అధికారి బీ గంగయ్య, పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్‌రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గున్నాల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో సుదర్శన్, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 5 : మండల కేంద్రంతో పాటు, కూనారంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, ఎంపీటీసీ రావి సదానందం, దళిత సంఘం నాయకులు, ఆయా గ్రామాల ఎంపీటీసీ లు ఉన్నారు.

జూలపల్లి, ఏప్రిల్ 5 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, మానుమండ్ల సంపత్, నెరువట్ల సాగర్, మోదుంపెల్లి భూమయ్య, మానుమండ్ల వేణు, బెజ్జంకి సంతోష్, ఏదుల్ల అంజయ్య పాల్గొన్నారు.

ధర్మారం,ఏప్రిల్5: ధర్మారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ సంఘం నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి లక్ష్మణ్ బాబు,సాయి మణికంఠ, స్మార్ట్ కిడ్స్ పాఠశా లల కరస్పాండెంట్లు జైన సురేష్ కుమార్,బుధారపు మహేందర్,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి,నాయకులు బొల్లి స్వామి, కాంపల్లి రాజేశం,వొడ్నాల శంకరయ్య, దేవి జనార్ధన్, కాడె సూర్య నారాయణ,ఓరెం చిరంజీవి,దేవి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

మంథని, ఏప్రిల్ 5: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి త్యాగం చేసిన మహనీయుల ఆశయ సాధనలో బీఆర్ఎస్‌తో పాటు తాము ముందుంటామని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనా మంథనిలో మహనీయుడి విగ్రహం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు జగ్జీవన్‌రామ్ జయంతిని మంథనిలో నిర్వహించక పోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో జగ్జీవన్ జయంతిని ఎలా వాడుకున్నారో, దళితులను ఎలా మభ్యపెట్టారో ఆర్థం చేసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఎగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, ఎరుకల రవి, శ్రీనివాస్, మంథని లక్ష్మణ్, వేలల్పుల గట్టయ్య పాల్గొన్నారు.

దళిత జన బాంధవుడు జగ్జీవన్‌రామ్

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కోల్‌సిటీ, ఏప్రిల్ 5: అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్‌రామ్ దళిత జన బాంధవుడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. సామాన్య రైతు కుటుంబం నుంచి భారత ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కీలకభూమిక పోషించారన్నారు. గోదావరిఖనిలో జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. మేయర్ బంగి అనిల్‌కుమార్, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, టీ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వాసంపల్లి ఆనంద్ బాబు, ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు బొంకూరి మధు, మైస రాజేశ్, కొంకటి లక్ష్మణ్, మంథెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, మహేందర్, నర్సింగరావు, పులి మోహన్, గొర్రె రమేశ్, కార్పొరేటర్లు పెంట రాజేశ్, మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ముస్తఫా, జనగామ కవిత, కృష్ణవేణి, పెద్దెల్లి తేజస్విని, అడ్డాల గట్టయ్య ఉన్నారు.

రామగుండం బల్దియా కార్యాలయంలో...

రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ఈ చిన్నారావు, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సూపరింటెండెంట్ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

'ఖని' కోర్టులో

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం గోదావరిఖని కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, అధ్యక్షుడు తౌటం సతీశ్, కోశాధికారి గుజ్జేటి సత్యనారాయణ, సభ్యులు రామటెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్‌కుమార్, గోశిక ప్రకాశ్, బాస అనురాధ, చెల్కల పద్మజ, దూడపాక లింగస్వామి, దామ సంతోష్, ఎంవరలక్ష్మీ, న్యాయవాదులు గంట నారాయణ, గొర్రె రమేశ్, మేడ చక్రపాణి, నడిపెల్లి కిషన్‌రావు, సంజయ్‌కుమార్, ముష్కే రవి కుమార్, ముచ్చకుర్తి కుమార్ ఉన్నారు.

'కమలం'లో కయ్యం..

- పార్లమెంట్ ఎన్నికల వేళ కలిసి రాసి నాయకులు
- వేర్వేరుగా రైతు భరోసా సత్యాగ్రహ దీక్షలు
- అయోమయంలో బీజేపీ శ్రేణులు

పెద్దపల్లి, ఏప్రిల్ 5(నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో పెద్దపల్లి జిల్లా బీజేపీలో కయ్యాలు కల్లోలం సృష్టిస్తున్నాయి. సీనియర్లు, జూనియర్లుగా ఎవరికీ వారే యమునా తీరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చే కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహిస్తూ రచ్చకెక్కుతున్నారు. పార్టీ నాయకుల తీరుతో కార్యకర్తలు కలవరపడుతున్నారు. శుక్రవారం రైతు భరోసా దీక్షలను వేర్వేరుగా చేపట్టి గందరగోళానికి తెరలేపారు. బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి శుక్రవారం తన నివాసంలో సీనియర్ నేత మీస అర్జున్‌రావుతో కలిసి దీక్ష చేపట్టారు. మరోవైపు బీజేపీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దుగ్యాల ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో రైతు భరోసా సత్యాగ్రహ దీక్షను జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల సురేశ్‌రెడ్డితో కలిసి చేపట్టారు. ఈ దీక్షకు బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ హాజరయ్యారు. కానీ గుజ్జుల చేపట్టిన దీక్షలో ఆయన, సునీల్‌రెడ్డి పాల్గొనకపోవడంపై ఆయన వర్గీయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆఫీసుకు గుజ్జుల నివాసానికి కూతవేటు దూరం ఉన్నప్పటికీ గుజ్జుల చేపట్టిన దీక్షకు హాజరు కాకపోవడంపై పలువురు నాయకులు భగ్గుమంటున్నారు. రెండు రోజుల క్రితం పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు బీజేపీ మండలాధ్యక్షులను నియమించారు. ఇందులో గుజ్జుల వర్గీయులకు ఎవరికీ కూడా పదవులు దక్కలేదు. కేవలం దుగ్యాల వర్గానికి పెద్దపీట వేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై బీజేపీ అధిష్టానానికి సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే ఎన్నికల నుంచి గుజ్జుల, దుగ్యాల వర్గీయుల మధ్య విబేధాలు కొనసాగుతున్నాయి. తాజాగా రైతు భరోసా సత్యాగ్రహ దీక్షలు వేర్వేరుగా నిర్వహించడం, మండలాధ్యక్షుల పదవుల్లో సైతం ఏకపక్షంగా వ్యవహరించిన తీరు కమలం పువ్వులో కయ్యాలు రోజు రోజుకు ముందురుతున్నట్లుగా కన్పిస్తున్నాయి. కాగా, పార్టీలో నెలకొన్న గందరగోళ పరిస్థితులపై అధిష్టానం సైతం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 5: పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా, గుర్తించామని ఎస్ఐ-2 మల్లేశ్ తెలిపారు. మృతుడి ఒంటిపైన బ్లూ జీన్స్ పాయింట్, వైట్ షర్ట్ ఉన్నట్లు ఎస్ఐ-2 మల్లేశ్ తెలిపారు. ఎవరైనా వివరాలు తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ-2 మల్లేశ్ సూచించారు.

ఆర్జీ-1లో గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని,ఏప్రిల్ 5: సింగరేణి ఆర్జీ-1 ఏరియా వివిధ గనుల్లో 138 మంది గైర్హాజరు ఉద్యోగులకు ఆర్‌సీవోఏ క్లబ్‌లో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిలో ఉద్యోగం, దాని ఆవశ్యకత గురించి వివరించారు. ఉద్యోగులు అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి దవాఖానలో వైద్యం చేయించుకోని ఉద్యోగాలను కాపాడుకోవాలని సూచించారు. తప్పకుండా విధులకు హాజరై నిర్దేశిత మస్టర్లను పూర్తి మూడేండ్ల గైర్హాజరు మస్టర్లను పరిగణలోకి తీసుకొని విధుల నుంచి తొలగిస్తారని తెలిపారు. 2023లో 100 మస్టర్లు కూడా నిండని ఉద్యోగులకు కౌన్సెలింగ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాంమోహన్, పీఎం లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, సీఎంవోఏఐ ప్రధాన కార్యదర్శి మల్లేశ్, పీఎం కిరణ్‌బాబు, అసిస్టెంట్ జాయింట్ సెక్రటరీ రంగు శ్రీను, హెల్త్ అధికారి సుమన్, సారంగపాణి ఉన్నారు.


కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేస్తున్న వైద్య సిబ్బంది

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ముత్తారం, ఏప్రిల్ 5: మండలంలోని 14 పంచాయతీల్లోఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొన్న లారీ

- దుబ్బపల్లి వద్ద రోడ్డు కిందకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు
- ప్రయాణికులకు స్వల్ప గాయాలు

సుల్తానాబాద్ రూరల్, ఏప్రిల్ 5: మండలంలోని దుబ్బపల్లి వద్ద కరీంగర్ నుంచి మంథనివైపు వెళ్తున్న ఆర్టసీ బస్సును వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింద. దీంతో బస్సు అదుపు తప్పి రోడ్డుకిందకు దూసుకెళ్లింది. ఈ సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులుండగా అందులో పలువురికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సుల్తానాబాద్‌తో పాటు అందుబాటులో ఉన్న దవాఖానలకు తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సుల్తానాబాద్ పోలీసులు ప్రమాద ఘటనపై విచారణ చేపట్టారు. చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

రేపు పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనం

గోదావరిఖని, ఏప్రిల్ 5: గోదావరిఖని శారదానగర్‌లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లా డారు. 1986 నుంచి 2022 వరకు ఈ పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు పల్లెర్ల కిరణ్ కుమార్, ఇల్లందుల శ్రీనివాస్, సామర్ల రాజు, ఈదునూరి విజయ్, ప్రధాన ఆచార్యులు ఎర్రం రాజు, శ్రీధర్, కమిటీ సభ్యులు భూసారపు ఎల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

ఫ్రిజ్ పేలి వస్తువులు దగ్ధం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 5: గోదావరిఖనిలోని మేదర్‌బస్తీలో శుక్రవారం రాత్రి చేరాల లక్ష్మీ రాజు ఇంట్లో ప్రమాదవశాత్తు ఫ్రిజ్ పేలి బట్టలు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. వస్తువులతో పాటు కొంత నగదు కూడా కాలి బూడిదైనట్లు బాధిత కుటుంబం పేర్కొంది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకకపోవడంతో ఏలాంటి ప్రాణహాని జరుగలేదు. ఫైర్ ఇంజిన్ కాలనీకి సకాలంలో చేరుకున్నా ట్రాఫిక్ జామ్ కారణంగా వెంటనే ఘటనా స్థలికి చేరుకోలేకపోయారు. కొంత ఆలస్యంకావడంతో మంటలు వ్యాపించి దట్టమైన పోగ వ్యాపించింది. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. డివిజన్ నాయకులు ఆడెపు దశరథం బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, కీర్తి నాగరాజు ఉన్నారు.

ప్రాణం తీసిన పచ్చ కామెర్ల వ్యాధి

జూలపల్లి, ఏప్రిల్ 5 : పచ్చ కామెర్ల వ్యాధి ఒకరి ప్రాణం తీసింది. వ్యాధి నయం కావడం లేదని మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్దాపూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంపెల్లి నవీన్ (23) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో దాదాపు నెల రోజుల క్రితం పచ్చ కామెర్ల వ్యాధి సోకింది. ఆరోగ్యం బాగు చేయించుకోడానికి ప్రైవేట్ దవాఖానలో చూపించుకొని మందులు వాడుతున్నా వ్యాధి నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెందిన నవీన్ గురువారం స్వగ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి అతన్ని కరీంనగర్‌లోని సిటీ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం నవీన్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వివరించారు. తండ్రి శంకర్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌కు తడాఖా చూపిస్తాం

- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసంపల్లి ఆనంద్‌బాబు

కోల్‌సిటీ, ఏప్రిల్ 3: రాష్ట్రంలో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మూడు నెలల్లోనే విభజించి పాలిస్తుందనీ, లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలను అణగదొక్కుతున్న ఆ పార్టీకి తడాఖా చూపిస్తామని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వాసంపల్లి ఆనంద్‌బాబు హెచ్చరించారు. రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లను గెలుచుకుంటేనే భవిష్యత్ ఉంటుందని గ్రహించి.. మళ్లీ బూటకపు హామీలతో ప్రజల ముందుకువస్తున్నదని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్న జాతీయ పార్టీలను మాదిగలంతా బహిష్కరించినప్పుడే మన సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. శుక్రవారం గోదావరిఖనిలో జరిగిన జగ్జీవన్‌రాం జయంతి సభలో ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అసలు విషయం పక్కన బెట్టి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం విచారకరమన్నారు. అసలు రాజకీయ అనుభవమే లేని గడ్డం వంశీకృష్ణకు టికెట్ ఏ అర్హత ప్రకారం ఇచ్చారో కాంగ్రెస్ అధిష్టానం సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీల్లో 70 శాతం మాదిగలే ఉన్నారనీ, అలాంటి మాదిగ వర్గాన్ని పక్కన బెట్టి మాలలకు సీఎం రేవంత్‌రెడ్డి రెడ్ కార్పెట్ వేయడం సమంజసం కాదన్నారు.

ఆరోగ్య సంరక్షణపై ఉద్యోగులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఆఫీసర్

రామగిరి, ఏప్రిల్ 5: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ప్రాజెక్టులో వైద్యారోగ్య విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎంవో కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఏరియా వైద్య ఆరోగ్య విభాగం అధికారి, పద్మజ వేసవిలో ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పు రావాలన్నారు. మాంసాహారం, మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ కేవీ రామారావు, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ ఎంఆర్‌సీ రెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక